# ఇంటింటి వ్య(క)ధ !

'ఎళ్లవే... వెళ్లు ! ప్రేమించినవాడితో పో ! తాళి కట్టుంచుకున్నా కోకున్నా... కాపురం చేసెయ్ మోజు తీరేక వాడు... అదే ప్రేమికుడు జంప్పైపోతాడు ! నువ్వేగంగలోనైనా దూకి హష్ కాకైపో !... ప్రేమకథలకు మగింపు ఇదే !... ' ఓ కన్నతండ్రి కటువుగ మాట్లాడిన తీరది..

'పోరా రాస్కెల్ !... పో!... మూతిన మీసం మొలిచేక కళ్లు నెత్తికొచ్చినయ్!. నువ్వు వెలబెట్టిన చదుకువు ఏం వుద్యోగం వస్తుందో తెలీకపోయినా... ప్రేమ కావలసి వచ్చిందిరా నీకు. ప్రేమ నీకు తిండి పెట్టదు. నీకు ఫుడ్ పెట్టటమే వేస్ట్ ! నీకు తోడొక పెళ్లాం.... అదే ప్రేమంచేడ్చింది ! ఇద్దరూ వెళ్లఇ వూరేగండి. ఈ సమాజం మిమ్మల్ని వుద్ధరిస్తుంది. పో... నీ ముఖం నాకు చూపకు...' మరో ఇంట్లో గొంతు చించుకున్న ఓ నాన్న.

'మమ్మీ ! మీకు శ్రమ లేకుండా చేశాను. కోడలిని ఇంటికి తెచ్చేస్తాను. రిజిస్ట్రార్ ఆఫీసులోనో... గుడిలోనో దండలు ముర్చుకొస్తాం. మనింట్లో మూడు నిద్రలు... ' ఓ కుర్రాడి తెగింపు.

కొడుకు మాటలు విన్న డాడీ ' ఏరా అడ్డగడిదా... నీది ఇంటర్ కంపార్ట్మెంటల్ పాస్. డిగ్రీ ఆరేళ్లు పట్టింది కంప్లీట్ చేయటానికి నీకు తోడు ప్రేమ !... ఓ పెళ్లాం ! ఈ ఇంటికి కోడలే తక్కువ ! నీ ముఖానికి జాబంటూ లేదు ప్రేమించిన దాన్ని ఎలా వుద్ధరిస్తావ్ ! రిక్ష తొక్కుతావా ? ఆటో నడుపుతావా ? దంగతనాలు చేస్తావా?. పో... కమాన్ గో నౌ ! ప్రేమంచిన పిల్లతో వూరిమీద పడి వూరేగు... నా ఇంల్లో నీకింక చోటులేదు...' అంటూ అల్టిమేటమిచ్చాడు.

XXX

ప్రేమ... ప్రేమ... ప్రేమ ! ఏ ఇంట్లో చూద్దామన్నా ఇదే టాపిక్ ! ప్రేమా ఎక్కడున్నావే ? అని ప్రశ్నించగా... అసలు సిసలైన ప్రేమను ఎప్పుడో కాకెత్తుకెల్లింది అనే జవాబొస్తుంది.

ఇప్పుడంతా నకిలీ లవ్వే ! వాళ్లు కొవ్వెక్కి వీధినపడటం ! 'ప్రేమకావాలిట' ఇదొక తెలుగు సినీమా టైటిల్ ! ఇదే కొళాయిలో వచ్చే నీళ్లా పట్టుకు తాగటానికి?

నేటి తరం ఆడపిల్లల్లో తెగింపు జాస్తి ! భవిష్యత్ పట్ల భయమనేదే లేదు. జీవితం ఏమైతేనేం ధోరణి ! ఏమున్నా లేకున్నా 'ప్రేమ' వుంటే చాలు ! వద్దంటే ఆత్మహత్య ! ప్రేమించమంటూ మగపిల్ల వేధింపులు. ప్రేమిస్తావా చస్తావా అంటూ వెంటపడటాలు !. 'నో' అంటే కత్తి పోట్లో... యాసిడ్ దాడో... కిడ్నాపింగో ! ఇదే నేటి ప్రేమకు గల పవిత్రత !

వయసులో వున్న పిల్ల పిల్లవాడు కల్సి ప్రేమ పేరుతో కౌగిలింతలు... చుంబనాలు... పార్కుల్లో దొర్లటాలు ! తెలుగు సినీమా అయింది.

జీవితాలు ఎక్కువైన కారణాన జీవితం గాడితప్పి మితిమీరిన స్వేచ్ఛతో సంచరించటం ! క్లబ్బులు... పబ్బులే నాగరికతకు దిశానిర్దేశాలు. క్రమశిక్షణ లోపించిన యువత ! పట్టించుకోని పేరెంట్స్ !

నేటి తరం 'గాల్సు' అన్నింటా దిట్టలే ! డబ్బున్న అబ్బాయి దొరికితే చాలు... వాడి గుండుగొరిగేస్తారు. జేబు ఖాళీ చేయిస్తారు. షాపింగులు... ప్రజంటేషన్లు... పేరుతో విశృంఖలత !

ప్రేమ గాడితప్పుతోంది. పెడదోవపడుతోంది. ఒక పద్ధతిపాడు లేకుండా పోయింది ! ప్రేమ రొచ్చులో పొర్లాడుతోంది యువత !

ఒకప్పుడు మగపిల్లలు బోలెడంత 'క్లవర్' ! ఇప్పుడేమో ర్యాంకుల్లోనూ... ప్రేమల్లోనూ... డ్రెస్సింగ్‌లోనూ... అన్నింటా ఆడపిల్లే ఫస్ట్ !. హత్యల్లో... ఆత్మహత్యల్లో వీరి సంఖ్యే ఎక్కువ !

బెదిరింపుల ప్రేమదే హవా నడుస్తోందిప్పుడు ! జంపైపోవటాలు ఎక్కువైంది. కల్తీప్రేమ రాజ్యమేలుతోంది. కన్నవారి కంట తడిమిగిలిస్తోంది. చచ్చి ఏం సాధిస్తున్నారో చచ్చాక ప్రేతాత్మలకే తెలియాలి !

తలరాత తప్పించనెవరితరం?

ఎంజాయ్ చేయాలనే తపన శృతిమించుతోంది!

వయసు పొంగు వేడి అలా గుడ్డిగా నడిపిస్తోంది. మా కాలంలో ఇలాంటి అఘాయిత్యాలు ఎక్కడివి ?

కన్నవారికి కడుపు కోత... చూచేవారికి రోత పుట్టిస్తోంది నేటి ప్రేమ వ్యవహారం ! ఏ

ఇంట్లో చూసినా ఇదే గొడవ ! ఏడుపు !

నాకు నలుగురూ ఆడపిల్లలే ! నాకు చేతి కొచ్చే నెలజీతమే ఆధారం ! ఆడప్లిలైనా... నలుగురినీ చదివించాను. అప్పే చేవానో... తిన్నానో తిన్లేదో... అంతా గుంభనంగ వెళ్ళిపోయినయ్ రోజులు.

చదువులు పూర్తై ప్లిలలు పెళ్లీడుకొచ్చారు. వాళ్లనో అయ్యచేతిలో పెట్టలేనివాడివి ఆడపిల్లల్నెందుకన్నావ్ ! అంటూ నా అంతరాత్మ ప్రశ్నిస్తోంది !... ప్రతిక్షణం వేధిస్తోంది.

నాగరికత వైకుంఠపాళిలో నిచ్చెనలెక్కలేకపోయాను. పాముల వాతనేపడ్డాను.

ఓనాడు తెగించి కూతుళ్లతో తేల్చిచెప్పేశాను. వాళ్లకు చదువు చెప్పించటం నాబాధ్యతనుకున్నాను. వాళ్లకున్న విద్యతో తెలివితేటలతో కష్టపడి వుద్యోగాలు సంపాదించుకోమన్నాను. నచ్చిన వాడిని ప్రేమించి పెళ్లి చేసుకుని సుఖపడమన్నాను. మోసపోవద్దంటూ హెచ్చిరించాను.

మంచి జాబ్ సంపాదించుకుని తో దిక్కుకూ వెళ్లిపోయారు ధైర్యంగ. వుద్యోగం పేరుతో బహుదూరపు బాటసారిలా నలుగురూ తలొక దిక్కు వెళ్లిపోతూంటే నా గుండె హుస్సేన్‌సాగరైంది. భార్య కన్నీరు తుడిచి ఓదార్చలేని నిస్సహాయుడిగా మిగిలాను.

భవిత వాళ్ల చేతుల్లో వుంది ! విధాత నలుగురి ముఖాన ఎలా రాశాడో?... ఇది ఇంటింటి కథే కాదు తీరని వ్యధ కూడా!!

--- సమాప్తం ---